# వర్ష బీభత్సం

## నగరం అతలాకుతలం

కుండపోత వర్షం కురిసింది. మంగళవారం తెల్లవారుజాము నుంచీ వర్షం దంచికొట్టింది. భారీ వర్షానికి జన జీవనం పూర్తిగా అస్తవ్యస్తం అయ్యింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు మరో ఉపరితల అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా..లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.









**మియాపూర్‌లో 14.7,కూకట్‌పల్లిలో 14.3 సెం.మీ వర్షపాతం**

**జలమయమైన రోడ్లు, చెరువులను తలపించిన కాలనీలు**

**ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన**

**విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం**

**బీ అలర్ట్.. మూడు రోజుల పాటు మళ్లీ వర్షాలు**

హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరి సామాగ్రి తడిచిపోయింది. కాలనీలు చెరువులను తలపించాయి. కొన్ని చోట్ల రహదారులపై వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహించింది. దీంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు, మురికివాడలు వరద నీటితో నిండిపోయాయి. పలుప్రాంతాల్లో అపార్టుమెంట్ సెల్లార్లు, ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. మూసీలో వరద ప్రవాహం పెరగడంతో పరివాహక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. బల్కంపేట లోతట్టు ప్రాంతాల్లో మోకాళ్లలోతు వర్షపు నీరు నిలిచింది. అలాగే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద భారీగా వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. హుస్సేన్‌సాగర్‌లోకి కూడా భారీగా వరద వచ్చి చేరింది. లింగంపల్లి అండర్‌పాస్ వంతెనపై భారీగా వరద నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతల్లో వరద నీరు నిలవడంతో వాహనాలు నిదానంగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్‌ఎంసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ప్రగతినగర్, ఎన్‌ఆర్‌ఐ కాలనీలో నాలుగేళ్ల బాలుడు మ్యాన్‌హోల్‌లో పడి గల్లంత య్యాడు. మరో ఘటనలో హుస్సేన్‌సాగర్ వరద నీటి కాలువలో పడిన ఓ మహిళ గల్లంతైంది. ఆమె ఆచూకి ఇంతవరకు లభించలేదు.

భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి. ఖైరతాబాద్, నాంపల్లి, బేగంపేట, అమీర్‌పేట, జీడిమెట్ల, సూరారం, బాలానగర్, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి, అల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, బేగంపేట్, సికింద్రాబాద్, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బోరబండ, నారాయణగూడ, హిమాయ్‌నగర్, అబిడ్స్, కోఠి, బేగంబజార్, సుల్తాన్‌బజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట, దోమలగూడ, ట్యాంక్‌బండ్, తార్నాక, బోడుప్పల్, నాచారం, హయత్‌నగర్, ఎల్బీనగర్, అమీర్‌పేట, చంద్రాయణగుట్ట, పాతబస్తీలోని తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. బోయిన్‌పల్లి, మారేడుపల్లి, అల్వాల్, బాలాజీనగర్, ప్యాట్నీ ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుత్బుల్లాపూర్, చింతల్, గుండ్లపోచంపల్లితో పాటు అనేక ప్రాంతాలు నీటీమయమయ్యాయి. బోయిన్‌పల్లి ప్రాంతంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. హస్మత్‌పేట ప్రధాన రహదారిపై మోకాళ్లలోతు నీరు రావడంతో ఆ ప్రాంతమంతా చెరువును తలపిస్తోంది. రామన్నకుంట చెరువు సమీపంలోని శ్రీనివాసనగర్ కాలనీలో రమదారిపై పూర్తిగా నీరు నిలిచి వాహనాలు మునిగిపోయే పరిస్థితి నెలకొంది. చింతల్‌లోని ఇంద్రసింగ్‌నగర్‌లో ఇళ్లలోకి వరద నీరు చేరుకోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్, రెజిమెంటల్‌బజార్‌లో ఒక పురాతన భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. మూసాపేట మెట్రో స్టేషన్ కింద భారీగా వరద నీరు వచ్చి చేరింది. అమీర్‌పేటలోని మైత్రీవనం వద్ద రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరింది. ఎర్రగడ్డ ప్రధాన రహదారిపై మోకాళ్ల లోతు వర్షపు నీరు నిలిచిపోయింది.

**గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు..** నిమిషాల ప్రయాణానికి గంటల సమయం పట్టడంతో ప్రయాణికులు నరకం అనుభవించారు. కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, లింగంపల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, చందానగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, పంజాగుట్ట, ఎస్సార్‌నగర్, కూకట్‌పల్లి నుంచి అమీర్‌పేట, హిమాయత్‌నగర్, బేగంపేట్, సికింద్రాబాద్, హబ్సిగూడ, నాచారం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడింది. ఖైరతాబాద్ మీదుగా కోఠి వెళ్లే రోడ్‌లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. అమీర్‌పేట నుంచి మాదాపూర్ వెళ్లే మార్గంతో పాటు పంజాగుట్ట నుంచి కొండాపూర్ రోడ్డు, సికింద్రాబాద్ నుంచి జూబ్లీహిల్స్, మాదాపూర్ మీదుగా హైటెక్‌సిటీ వెళ్లే రోడ్డు మొత్తం వాహనాలతో బ్లాక్ అయింది. జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఒక్కో వెహికిల్ ఇంటికి చేరడానికి కనీసం గంట సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా..అనూహ్యంగా పెరిగిన వాహనాల రద్దీతో ఏం చేయలేకపోయారు. నగరంలో ప్రధానరోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికింద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు, హబ్సిగూడ-నాచారం, ఉప్పల్-మేడిపల్లి..వరంగల్ జాతీయ రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

**రికార్డు స్థాయిలో వర్షపాతం.. నగరంలో ఆకాశానికి రంధ్రంపడిందా అన్నట్లు కుండపోతగా వర్షం కురిసింది**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మియాపూర్ ప్రాంతంలో అత్యధికంగా 14.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కూకట్‌పల్లిలో 14.3, శేరిలింగంపల్లిలో 14, శివరాంపల్లిలో 13, గాజులరామారంలో 12.5, బోరబండలో 12.5,, జీడిమెట్లలో 12.1, షాపూర్, మూసాపేట్, జూబ్లీహిల్స్‌లో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కుత్బుల్లాపూర్‌లో 11.5, మాదాపూర్‌లో 11.4, సికింద్రాబాద్, రాజేంద్రనగర్‌లో 11.2, బేగంపేట్, కెపిహెచ్‌బి, అల్వాల్, ముషీరాబాద్‌లో 9.9, బాలానగర్‌లో 9.8, గోషామహల్‌లో 9.5, మలక్‌పేట్‌లో 9.4,ఫలక్‌నుమాలో 9.2, కార్వాన్‌లో 8.8, అసిఫ్‌నగర్, అమీర్‌పేట్, నాంపల్లి, రామచంద్రపురంలో 8, సరూర్‌నగర్‌లో 7.9, ఎల్బీనగర్, అంబర్‌పేటలో 6.6, మల్కాజ్‌గిరి, మౌలాలిలో 4.7 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదైంది.



హైదరాబాద్ వార్త

## ముంపు ప్రాంతంలో పర్యటించిన డిప్యూటీ మేయర్



తార్నాక, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : వరుసగా కుస్తున్న వర్షం నీటి ముంపు ప్రాంతాల్లో నగర డిప్యూటటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్క రింపజేశారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా నీటి నిలువలను వెంటనే తొలగించాలని ఏ.ఈ వెంకటేష్ సిబ్బందిని ఆదేశించారు. లాలాపేట్ సత్యనగర్, చంద్రాబాబునాయుడునగర్‌తో పాటు నగరంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో వారు పర్యటించి సమస్యను తెలుసుకున్నారు.

## యంత్రలేఖన విశారదుడు సాంబశివశాస్త్రి



శ్రీయంత్ర లేఖన విశారద బిరుదును పోవూరి సాంబశివశాస్త్రికి అందించిన దృశ్యం

చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త: యంత్రాలు దోష నివారణకు శుభాలకు దోహదపడతా యని పలువురి విశ్వాసమని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొన్నారు. అలాంటి యంత్రలేఖనంలో పోవూరి సాంబశివశాస్త్రి నిపుణులు అని అభినందించారు. మంగళవారం వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపి ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో నిర్వాహకసంస్థ అధినేత వైఎస్ఆర్.మూర్తి ఆధ్వర్యంలో శ్రీయంత్ర లేఖ పరిశోధకులు పోవూరి సాంబశివశాస్త్రి సన్మాణ సభ శ్రీయంత్ర లేఖన విశారద బిరుదు ప్రదానోత్సవ జరిగింది. ముఖ్యఅతిథిగా బిజినెస్ మేనేజ్‌మెంట్ నిపుణులు డాక్టర్ కామేష్ మల్లెల, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, హ్యాపిఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా నిర్వాహకుడు ఎ.రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మకు 500కేజీల పువ్వులతో ప్రత్యేక అలంకరణ



గర్భాలయంలో మూలవిరాట్ అమ్మవారిని లక్ష పుష్పాలతో ప్రత్యేక అలంకరణ

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : అమీర్‌పేట బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో శ్రావణ మంగళవారం సందర్భంగా గర్భాలయంలో మూలవిరాట్ అమ్మవారిని లక్ష పుష్పాలతో పుష్పార్చన చేశారు. సుమారు 500 కేజీల పువ్వుల్లతో ప్రత్యేక అలం కరణ చేసినట్లు ఆలయ ఈఓ కుంట నాగరాజు, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ప్రధాన అర్చకులు అనిల్ కుమార్‌లు తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రమేష్, పాలకమండలి సభ్యులు ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలోని వరద నీటి ప్రాంతాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



నార్సింగి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : భారీ వర్షాల కారణంగా వరద నీటిలో చిక్కుకున్న లోతట్టు ప్రాంతాలను మంగళవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ, అంజలీ గార్డెన్, మణికొండ మున్సిపల్ నూతన భవన ప్రాంతాలలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. అనంతరం అధికారుల బృందంతో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. వర్షాల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, తెరిచి ఉంచిన మ్యాన్‌హోళ్ల వద్ద సిబ్బందిని గాని, చుట్టూ గ్రిల్స్‌గాని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్, టిపిఓ రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేస్తే సురక్షితంగా గమ్య స్థానం చేరుతారు : డిసిపి చందనాదీప్తి



సికింద్రాబాద్ జెబిఎస్‌లో ఆర్టీసి లక్కీ డిప్ డ్రా తీస్తున్న డిసిపి చందనా దీప్తి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేస్తే సురక్షితంగా వారివారి గమ్య స్థానాలకు చేరుతారని, రాఖీ పండుగకు మహిళలను ప్రోత్సహించేందుకు లక్కీడిప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి తెలిపారు. సికింద్రాబాద్ ఆర్టీసి సికింద్రాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్కీడిప్ డ్రాన్ డిసిపి చేతుల మీదుగా డ్రా తీశారు. రాఖీ పౌర్ణమిని పురస్క రించుకొని గత నెల 30,31 తేదీల్లో ఆర్టీసి బస్సులో ప్రయాణించిన మహిళలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన లక్కీ డిప్ డ్రాను సికింద్రాబాద్ రీజియన్ పరిధిలో 11 డిపోలకు సంబంధించిన బస్సులలో ప్రయాణించిన మహిళలకు ఏర్పాటు చేసిన లక్కీడిప్ బాక్స్‌లలో ఉన్న టికెట్లను ఆర్.ఎం. ఖుష్రోషా ఖాన్ ఆధ్వర్యం లో డ్రా తీయగా మొదటి విజేత చింతల్‌కు చెందిన జనని, 2వ విజేత శ్రీ రన్య, రేణుక, 3వ విజేత ఉప్పల్‌కు చెందిన శోభలు విజేతలుగా నిలిచారు. మొదటి విజేతకు 25వేలు, ద్వితీయ బహుమతి 15 వేలు, తృతీయ బహుమతి 10 వేల చొప్పున అందజేస్తున్నట్లు ఆర్.ఎం.ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు సంతోష్ కుమార్, తిరుపతమ్మ, బీమ్ రెడ్డి, కవిత, పి.ఓ.భాస్కర్ రెడ్డి, కంటోన్మెంట్ డిఎం.రామోహన్ పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది?

**పంట కాలువను పొట్టనపెట్టుకున్న కార్పొరేట్ రియల్ సంస్థ**

**ఇరిగేషన్, రెవిన్యూ సంయుక్త సర్వే, ఆక్రమణ గుర్తింపు**

**చర్యలకు ఇరిగేషన్ వెనకడుగు వెనుక అంతర్యమేంది?**

**కార్పొరేట్ సంస్థలకు కాలువలు కట్టబెట్టేందుకేనా..?**

**ఫలితంగా జలమయమైన శ్రీరామ్ అయోధ్య విల్లాలు**




పంటకాలువను పొట్టన పెట్టుకున్న నిర్మాణాలు



కల్వర్టును పరిశీలిస్తున్న డిఇ సురేష్ (ఫైల్) ఇప్పుడు ఆ కల్వర్టు లేదు

దుండిగల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : గొలుసుకట్టు చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలి..భూగర్భ జలాల పెంపుదలకు కల్పతరువులైన చెరువులను కాపాడుకోవాలి..చెరువుల పునరుద్దరణ కోసం ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకంతో జీవం పోస్తుంది.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో చెరువుల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన మాటలు. ప్రభుత్వ ఆలోచన కార్యరూపం దాల్చాలంటే సంబంధిత శాఖ అధికారులు సమన్వయంగా సంకల్పంతో పనిచేయాలి. అప్పుడే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు దక్కుతాయి. అయితే కొందరూ అవినీతి, నిర్లక్ష్యపు అధికారులు ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగారుస్తున్నాయి. చెరువులో తుంగను తొక్కనట్లు ప్రభుత్వ మహత్తర ఆశయాన్ని తొక్కిపడేస్తూ ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నారు. చెరువుల పునరుద్దరణ ఎమోగాని ఉనికే లేకుండా చేసేందుకు కార్పొరేట్ సంస్థలకు సహకరిస్తున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ల ఆక్రమిస్తున్నా పంటకాలువలు, కట్టుకాలువలు ధ్వంసం అవుతున్నా అంత చక్కగా ఉన్నట్లు తమ నటనా చాతుర్యంతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై కోట్ల రూపాయలను కొల్లగొడుతూ తమ పాపాలను వెలుగులోకి రాకుండా పకడ్బందీ చేసుకున్నారు. అయితే అధికారుల వికృత చేష్టలకు విసిగిపోయిన ప్రకృతి విరుచుకుపడింది. ప్రకృతి ప్రకోపానికి అధికారుల పాపాల పుట్టలు పగిలిపోయి ఒకొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఒక దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనే పదుల సంఖ్యలో చెరువులకు ఉరివేస్తూ ఉనికి లేకుండా చేస్తున్న ఉలుకుపలుకు లేకుండా వ్యవహరించడం నీటిపారుదలశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.

**పంటకాలువను పొట్టన పెట్టుకున్న కార్పొరేటర్ సంస్థ..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని బొబ్బఖాన్ చెరువు ఆక్రమణలతో సతమతమవుతుంది. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లలో ఆక్రమణ పర్వం కొనసాగుతుండగా కట్టుకాలువలు, పంటకాలువలు ధ్వంసం అవుతున్నాయి. బహాదూర్‌పల్లిలోని శ్రీరామ్‌అయోధ్య విల్లాల సమీపంలో ప్రధానరహాదారి పక్కన భారీ నిర్మాణాలు కొనసాగిస్తున్న ఓ కార్పొరేటర్ రియల్ సంస్థ చెరువు నుండి దిగువకు వెళ్ళే పంటకాలువను పొట్టనపెట్టుకుంది. నీటిపారుదలశాఖ ఎన్‌వోసి లేకుండా హెచ్‌ఎండిఏ నుండి అనుమతులు పొందిన సంస్థ ఏండ్ల నాటి పంటకాలువను పూర్తిగా ధ్వంసం చేసి భారీ నిర్మాణాలను చేపట్టింది. నిర్మాణాలకు ఎదురుగా ఉన్న కల్వర్టును సైతం కనుమరుగు చేసింది. దీంతో ఫిర్యాదులు అందుకున్న నీటిపారుదలశాఖ అధికారులు రెవిన్యూ అధికారులతో కలిసి సంయక్త సర్వే నిర్వహించారు. పంటకాలువ ఆక్రమణలకు గురైనట్లు నిర్ధారించారు. అయితే ఆక్రమణలపై నీటిపారుదలశాఖ అధికారులు నేటికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కార్పొరేట్ కవ్వింపులకు లోనై కాలువ కనుమరుగుకు అధికారులు సంపూర్ణంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఈ పాపం ఎవరిది..జలమయమైన శ్రీరామ్‌అయోధ్య విల్లాలు..** బొబ్బఖాన్ చెరువు నుండి దిగువకు వెళ్ళాల్సిన పంటకాలువను ఓ కార్పొరేట్ రియల్ సంస్థ ధ్వంసం చేసింది. వరద నీరు దారి మళ్ళించడంతో పక్కన ఉన్న శ్రీరామ్ అయోధ్య విల్లాలు జలమయంగా మారాయి. వరద పోటెత్తి ఇండ్లలోకి నీరు చేరడంతో పాటు వాహానాలు కొట్టుకుపోయాయి. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పంటకాలువ కబ్జాపై నీటిపారుదలశాఖ అధికారులకు ఫిర్యాదులు ఉన్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా శ్రీరామ్‌అయోధ్యవిల్లాలు వరద నీటిలో మునిగిపోయాయి. కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై అధికారులు చేసే పాపాలకు మేము బలవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇదే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## జంట జలాశయాలలోకి భారీగా చేరుతున్న వరద నీరు

**గండిపేట వద్ద 6.గేట్లు, హిమాయత్ సాగర్ వద్ద 6.గేట్లు ఎత్తిన అధికారులు**

**మూసీలో పెరిగిన వరద ఉధృతి**



హిమాయత్ సాగర్‌లో పూర్తి సామర్థ్యం మేరకు చేరిన వరద నీరు

నార్సింగి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో రాజధాని హైదరాబాద్ మహానగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. సోమ,మంగళ వారాల్లో కురిసిన భారీ వర్షాలకు జలాశయాల ఎగువ ప్రాంతాలైన వికారాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంషాబాద్, షాబాద్, మోమిన్‌పేట, శంకర్‌పల్లి మండలాల పరిధుల్లో భారీగా వర్షాలు కురవడం వలన అక్కడి వరద నీరంతా వాగులు, వంకల్లో చేరి జంట జలాశయాలలోకి వస్తున్నాయి. జల మండలి అధికారులు 24.గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ మంగళవారం ఉదయం రెండు జలాశయాల గేట్లు ఎత్తి దిగువన ఉన్న ఈసీ,మూసీ వాగుల్లోకి నీటిని వదిలిపెట్టారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు, లోతట్టు ప్రాంత ప్రజలకు జల మండలి, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇది వరకే హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరుగుతుందని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చాటింపు వేయించారు. భారీ వర్షాలతో రహదారులన్నీ గోదారులుగా మారాయి. వాగులు, నాలాలన్నీ పొంగి పొర్లుతున్నాయి. కాలనీలు బస్తీలన్నీ జలమయం అయ్యాయి.

**రెండు జలాశయాల వద్ద 6.గేట్లు ఎత్తిన అధికారులు..** జంట జలాశయాలైన గండిపేట వద్ద 6.గేట్లు ఎత్తి మూసీ నదిలోకి వరద నీటిని వదిలి పెడుతున్నారు. గండిపేట జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1790.అడుగులు(3,90.టిఎంసిలు) కాగా మంగళవారం సాయంత్రం వరకు 1789.30అడుగులు(3.739టిఎంసిల)కు చేరుకుంది. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి 1600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 6.గేట్లు 2.ఫీట్ల మేర ఎత్తి 1,380.క్యూసెక్కుల నీటిని వదిలి పెడుతున్నామని జల మండల డిజిఎం నరహరి వివరించారు. అలాగే హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1763.50అడుగులు(2.970టిఎంసిలు) కాగా మంగళవారం సాయంత్రానికి 1763.50అడుగులు(2.968టిఎంసిలు)కు చేరుకుంది. ఎగువ ప్రాంతాలలోని వాగుల నుంచి 4,000క్యూసెక్కుల నీరు వస్తుండగా 6.గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తి 4,120.క్యూసెక్కుల నీటిని ఈసీ వాగులోకి వదిలిపెడుతున్నామని జల మండలి డిజిఎం రేణుక వివరించారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశాము : మేయర్..** గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తుతుండడంతో రెవెన్యూ, జిహెచ్‌ఎంసి, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది అందరం కలిసి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్ తెలిపారు. కిస్మత్‌పూర్, అత్తాపూర్, లంగర్‌హౌస్ బాపూఘాట్, కార్వాన్, పురాణాపూల్ వరకు ఈసీ,మూసీ వాగులకు ఇరువైపులా ఉన్న ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు తమ బిడ్డలను ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని, చెరువు నీటిని చూసేందుకు పంపవద్దని సూచించారు. సెల్ఫీలు తీసుకుంటూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉంటుందన్నారు.




## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : మంత్రి తలసాని


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయని రాష్ట్ర పశుసం వర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాసస్ యాదవ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో 18 మందికి మంజూరైన షాదీముబారక్,కళ్యాణ లక్ష్మీ చెకు ్కలను, అదే విధంగా మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరైన 96 మంది చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సిఎం కేసిఆర్ రా్రష్టంలో అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పేదింటి ఆడపడుచు పెళ్లికి రూ.1 లక్ష 116, పింఛన్ దారులకు రూ.2 వేల 116 వంటి పథకాలను అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పోరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప, శేషుకుమారి, ఖైరతాబాద్ తహాశీల్దార్ నయిముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు అత్తేల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, అంజనేయులు, జయరాజు, నారాయణ, నర్సింహా పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం


ప్రజా కోర్టులో మాట్లాడుతున్న పార్టీ శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : గత 9సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే ఏఐసీసీ పర్యవేక్షకుడు రూబీ మనోహార్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్‌యాదవ్‌లు అన్నారు. ప్రభుత్వంలో అవినీతి భారీగా పెరిగిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు కేవలం పార్టీ నాయకులకి అందజేస్తున్నారని విమర్శించారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని సనత్‌నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదిర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో ప్రజా కోర్టును నిర్వహించారు. ప్రజా కోర్టుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, ఏఐసీసీ పర్యవేక్షకులు రూబీ మనోహార్ హాజరయ్యారు. ఆయన కోర్టుకు జడ్జీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ప్రజా కోర్టులో వివరించారు. అర్హులకు కనీసం పింఛన్ గానీ, రేషన్‌కార్డు గానీ ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై చెత్తను కూడా సకాలంలో తొలగించడంలేదని డ్రైనేజీ పొంగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇక్కడ డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వడంలో వివక్ష ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు విజయ్ కుమార్, ఎలిసా, బబ్లు, సల్మాన్ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల పరిరక్షణలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్**


కుత్బుల్లాపూర్ గణేష్‌నగర్ లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు ,భాయతీయ జనతపార్టీ నాయకులు కూన శ్రీశైలంగౌడ్, చింతకుంట వెంకటేశ్‌యాదవ్, రాజేశ్వర్‌రావు తదితరులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : లోతట్టు ప్రాంతాల ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆందోళన వ్యక్తంచేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్, రామిరెడ్డినగర్, కల్పనా సొసైటీ, ద్వారకానగర్ తదితర ప్రాంతాలలో ఆయన పెద్దఎత్తున కార్యకర్తలతోకలిసి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఎంఎల్ఎ వివేకానంద్ నిర్లక్ష్యం వల్లే ఈపరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీఇచ్చి రెండు సార్లుగెలిచిన తరువాత ప్రజా సమస్యలను కాగిలి వదిలివేశారని విమర్శించారు. ప్రగతియాత్ర పేరుతో పనులు పూరనతయిన కాలనీకే పరిమితమై దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమయ్యాడని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, నాయకులు చింతకుంట వెంకటేశ్‌యాదవ్, సి.లింగంయాదవ్, కృష్ణాయాదవ్, స్థానికనాయకులు దుర్గారావు, కిరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన మాజీ కార్పోరేటర్ శేషుకుమారి

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు గత రెండు రోజులు కురుస్తున్న వర్షాల కారణంగా అమీర్‌పేట్‌లోని పలు ప్రాంతాలలో నీరు నిలిచిపోవడం, డ్రైనేజీ నిండిపోయి పొంగిపొర్లడం పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బదులు పడుతుండడంతో అమీర్‌పేట్ మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం రిలయన్స్ గల్లీ, బుద్దనగర్, గంగుభాయ్ బస్తీ సాబ్ గల్లీ, శ్రీరామ్‌నగర్ కాలనీ వంటి పలు ప్రాంతాల్లో జిహెచ్ఎంసి, వాటర్‌వర్క్స్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు పి.అశోక్‌యాదవ్, కూతురు నరసింహా, గొలుసుల సత్యనారాయణ, వనం శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో గల గ్లోబల్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లయన్ పర్వత సతీష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యాబుద్దులు నేర్పిస్తున్నటువంటి 40మంది ఉపాధ్యాయులకు గాను 5గురిని ఉత్తమమైన టీచర్లను ఎంపిక చేసి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామ నరసయ్య, ఆది సంజీవ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మేకలమండి వద్ద బోరుబావి పనులు ప్రారంభం



సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్తః మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు మేకలమండి ప్రభుత్వ పాఠశాల సమీపంలో బోరుబావిని వేస్తుండగా స్థానికంగా ఉండే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కొన్ని రోజుల కిందట మంత్రి తలసాని శ్రీనివాస్ యదవ్‌ను వాడుకనీటి సమస్యలు ఉన్నాయని, బోరుబావి కావాలని కోరారు. వారి కోరికమేరకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బోరుబావిని వేయించడానికి ఏర్పాట్లు జరిపారు. బోరుబావి సమీప పాఠశాలకు ఉపయోగపడడమే కాకుండా స్థానికులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బోరుబావి వేయడానికి నిర్ణయించారు. కాగా మంగళవారం బోరుబావి వేయడానికి ఏర్పాట్లు జరుపుతుండగా స్థానికులు కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

## ముగిసిన బొడ్రాయి పునం ప్రతిష్ట వేడుక


లాలాపేట్ బొడ్రాయి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మేయర్ కార్తికరెడ్డి బిజేపీ శ్రేణులు

తార్నాక, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : లాలాపేట్‌లో ఏర్పాటు చేసిన బొడ్రాయి పునం ప్రతిష్ట వేడుక మంగళవారం ముగిసింది. వేడుక చివరి రోజు కావడంతో బొడ్రాయి కమిటీ ఆద్వర్యంలో వేలాది మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా కమిటీ ఆద్వర్యంలో కన్నుల పండువగా జరిగిన బొడ్రాయి వేడుక, బోనాల ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ వేడుకలకు మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి, బిజేపీ నాయకులు బండచంద్రారెడ్డి బొడ్రాయి కమిటీ అధ్యక్షులు వంజరి ముత్తయ్య, కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి శారధా మల్లేష్, కార్యదర్శి వీరన్న, ఉపేందర్ యాదవ్, కిరణ్‌గౌడ్, మన్నెం నాగమల్లేశ్వరీ, మల్లేష్, అనిత, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిహెచ్.సునిల్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కిషోర్ యాదవ్,శైలందర్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి


సమావేశంలో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కోసం జరిగే అంతిమ పోరాటంలో తమ కర్తవ్యంగా భావించి జాతీ అభివృద్ధి, భవిష్యత్తు కోసం మాదిగ విద్యార్థులే ప్రధాన భూమిక పోషించాలని ఎంఎస్పీ హైద్రాబాద్ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పార్సిగుట్టలోని జాతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీని నియమించారు. హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జనపాల మహేష్, అధికార ప్రతనిధిగా రొడ్డు పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు మామిడి ప్రశాంత్, ఈదుల రాజీవ్, ప్రదీప్, కార్యదర్శులుగా కొండూరి సుచేంద్ర, ఎడెల్లి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి చాగంటి రామకృష్ణ, సహయ కార్యదర్శులు సన్నీ, ఉదయ్‌లు నియమితులయ్యారు.

## గీత కార్మికుల ప్రమాద నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్**



ప్రసంగిస్తున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, గీత కార్మికుల ప్రమాద నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్రఆఫీస్‌బేరర్ల సమావేశం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ మాట్లాడుతూ సంవత్సరానికి సుమారు 550 మంది చెట్టుపై నుంచి పడి కాళ్ళు, చేతులు విరుగుతున్నాయని, 180 మంది చనిపోతున్నారని, ఇంత ప్రమాదం ఏ వృత్తిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్గాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మునుగోడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కెటిఆర్ స్పందిస్తూ ప్రమాదాలు నివారించే చర్యలు తీసుకుంటామన్న హామీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్లారి గోవింద్, గౌని వెంకన్న, బాల్నే వెంకటమల్లయ్య, వి.వెంకట నర్సయ్య, పామనగళ్ళ అచ్చాలు, కార్యదర్శులు ఎస్.రమేశ్‌గౌడ్, బూదిద గోపి, బండకింది అరుణ్, గాలి అంజయ్య, మడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తాం

**ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్**

చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల నుంచి తమ అభ్యర్థులు పోటీ చేస్తారని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గసమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు అణగారినవర్గాలకు తీరని అన్యాయానికి గురిచేస్తున్నాయని, కేవలం ఎన్నికల సమయంలో ఈ వర్గాలు ప్రజలను తమ బూటకపు వాగ్దానాలు, హామీలతో తిరిగి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, పార్టీ గ్రేటర్ ఇంచార్జ్‌లు లింగస్వామి మహారాజ్, కృష్ణ మహారాజ్, లక్ష్మణ్, రాఘవేంద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం

**సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు చీరె సత్యనారాయణ**

బేగంపేట సెప్టెంబరు 5,ప్రభాతవార్త : సోమ,మంగళవారాల్లో కురిసిన భారీ వర్షాలకు రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో భారీ గా వర్షపు నీరు నిల్చిపోయింది.ఈ విషయం తెల్సుకున్న సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు చీరె సత్యనారాయణ(శ్రీకాంత్) మంగళవారం ఉదయం లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్చి ఉన్న ప్రాంతాలకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేసారు. చిన్న పిల్లలను బయటకు పంపవద్దని,అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దంటూ వారికి విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్చి ఉన్న విషయాన్ని సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసికెళ్లి నిల్చిపోయిన నీరు పోయేలా చేసారు.నల్లగుట్ట,మెక్లోడిగూడా,బాంబేహోటల్,నాలాలేన్,కళాసీగూడా ప్రాంతాల్లో నిల్చి ఉన్న నీటిని యుద్ద ప్రాతిపదికన తొలగించేలా చర్యలు చేపట్టారు.

## ఆహారం పంపిణీ


ఆహారం పంపిణీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ దీన్ దయాళ్ నగర్, మాధవి నగర్‌లో వరద ముంపు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించి బస్తీ వాసులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ప్రమోద్, అస్లాం, యాదగిరి, నరేష్, బ్రహ్మం భానేష్, నగేష్, సాయి, రమేష్, ప్రభు, విజయ్, శ్రీకాంత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ


హెచ్ఎఫ్‌నగర్ మినీ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడలేని విధంగా మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చారని జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. మంగళవారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్ మల్టీ పర్సప్ ఫంక్షన్‌హాల్‌లో దాదాపు 30మంది లబ్దిదారులకు స్థానిక కార్పోరేటర్ సిఎన్ రెడ్డితో కలిసి కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులతో పాటు వారికి కానుకలను కూడా అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల స్వాలంభన కోసం సాధికారత కోసం కృషిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అసలైన మహిళా బంధుగా నిలిచారన్నారు. ఏఒక్క ఆడపిల్ల తండ్రి అప్పు లేకుండా పెళ్ళిళ్ళు చేస్తున్నారన్నారు.ఆడబిడ్డల ముఖాలలో తెలంగాణ ప్రభుత్వం చిరునవ్వులు తెచ్చిందని తెలిపారు.ఈకార్యక్రమంలో నజీర్, జాఫర్ హుస్సేన్, జబ్బర్, మన్సూర్, అరుణ్, ఫయాజ్, గని, రవిశంకర్, ధనూజ, రాఖేష్, శ్రీనువాస్, షరీఫ్, చోటు, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవలింగాయత్ లింగబలిజలను ఓబిసిల్లో చేర్చాలి

**జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు రాష్ట్ర లింగాయత్ లింగబలిజ సంఘం వినతి**


చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న వెన్నె ఈశ్వరప్ప, శెట్టిశివకుమార్, దినేష్‌పాటిల్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త: వీరశైవలింగాయత్ లింగబలిజను ఓబిసిల జాబితాల్లో చేర్చాలని తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం అధ్యక్షులు వెన్నె ఈశ్వరప్ప జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాం గంగారంను కోరారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో రాష్ట్రంలోని బిసికులాలను జాతీయ ఓబిసి జాబితాలో చేర్చుటకు చేసిన హియరింగ్‌లో ఎంపిలు ఆర్.కృష్ణయ్య, డా.లక్ష్మణ్, బిబిపాటిల్‌ల నేతృత్వంలో సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి దినేష్‌పాటిల్‌లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో లింగాయత్,లింగబలిజలకు గత 14సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు, విద్యాఅవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని వివరిచడం జరిగిందన్నారు. దీనికి నేషనల్ బిసి కమిషన్ అధికారులు స్పందిస్తూ లింగబలిజలను జాతీయ ఓబిసి లిస్ట్‌లో చేర్చుటకు పూర్తిగా సహకరిస్తామన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో దంచికొట్టిన వాన

**లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయం ❖ చెరువులను తలపిస్తున్న రహదారులు**


శ్రీరామ్‌అయోధ్య విల్లాలో ప్రవహిస్తున్న వరదనీరు

దుండిగల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయంగా మారాయి. మ్యాన్‌హోల్స్ నుండి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. దెబ్బతిన రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండడం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ముంపు ప్రాంతాలను ప్రజాప్రతినిధులు సందర్శిస్తుండగా అధికారగణం సహాయక చర్యల్లో నిమగ్నమైయ్యారు.

**దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో..** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని శ్రీరామ్‌అయోధ్య విల్లాలు, భౌరంపేటలోని ల్యాండ్‌మార్క్-2 గేటెడ్ కమ్యూనిటి కాలనీలను వరద నీరు ముంచెత్తింది. శ్రీరామ్‌అయోధ్య కాలనీలో వరద నీటి ప్రవాహానికి వాహనాలు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. ల్యాండ్‌మార్క్‌లో నాలా ఉప్పొంగి ప్రవహిస్తూ కాళేశ్వరం బాహుబలి మోటర్లను తలపించింది. పేదల బస్తీలైన మల్లంపేటలోని బీహార్‌కాలనీ, దొమ్మరపోచంపల్లిలోని సాయిపూజకాలనీలలోని పలు ఇండ్లలోకి వరద నీరు చేరింది. రోడ్లపై మోకాలు లోతు నీరు ప్రవహిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఆయా ప్రాంతాలను సందర్శించి సహాయకచర్యలను పర్యవేక్షించారు. తహాసీల్దార్ సుచరిత, కమీషనర్ సత్యనారాయణరావు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేశారు. ప్రమాదకరంగా ఉన్న వారిని పునరావస కేంద్రానికి తరలించి కావాల్సిన సౌకర్యాలను అందుబాటులో ఉంచారు.

**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 21వ వార్డులోని ఆదిత్యగార్డెన్స్‌కాలనీ, సిరిబాలాజి లేఅవుట్‌తో పాటు పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. బాచుపల్లి, ప్రగతినగర్‌లోని సెల్లార్‌లు వరద నీటితో నిండిపోయాయి. ఆదిత్యగార్డెన్స్ కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటున్నారు. గంట వర్షానికి కూడ ఇండ్లలోకి నీరు చేరుతుందని, అధికారులకు నేతలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని, వర్షం పడిన ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రణీత్ అంటిలీయా పర్యటిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

బాచుపల్లిలోని ప్రణీత్ అంటిలీయాలో ప్రహారీ వరద నీటి ప్రవాహానికి ప్రమాదకరంగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు స్థానిక మేయర్ కొలన్‌నీలారెడ్డి, కమీషనర్ రామక్రిష్ణలతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. ప్రణీత్‌లోని ప్రహారీ కూలిపోక ముందే తగిన చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**జంట సర్కిళ్ళ పరిధిలో..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జంట సర్కిళ్ళ పరిధిలోని గణేష్‌నగర్, ద్వారకానగర్, రాంరెడ్డినగర్, కల్పనాసొసైటీ, గోదావరి హోమ్స్, ఓంబుక్స్, గాయత్రినగర్, అయోధ్యనగర్, బీరప్పనగర్, రంగరెడ్డిబండ, యాదిరెడ్డిబండ, అంగడిపేట,, నెహ్రూనగర్, శ్రీరామ్‌నగర్, సంజయ్‌గాంధీనగర్, బాలాజీలేఅవుట్, వైష్ణవిఎన్‌క్లేవ్, మహాదేవపురం, దేవేందర్‌నగర్, షిర్డిహిల్స్, పాండుబస్తీ, సూరారం చివరి బస్‌స్టాప్ తదితర ప్రాంతాలు జలమయంగా మారాయి. స్థానిక ప్రజాప్రనిధులు, సంబంధిశాఖ అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు.


జలమయంగా మారిన ల్యాండ్‌మార్క్ గేటెడ్ కమ్యూనిటీ


కుత్బుల్లాపూర్ వరద ప్రభావ ప్రాంతాలలో పర్యటిస్తున్న జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంఎల్ఏ కె.పి.వివేకానంద్; జోనల్ కమిషనర్ మమత

**కొంపల్లి..** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతామైన ఉమామహేశ్వరకాలనీ ఎప్పటిలాగే జలమయంగా మారింది. పాలకులు మారిన వారి వ్యతలు మారే పరిస్థితులు కనబడడం లేదు. వరదలు వచ్చినప్పుడే అక్కడి పర్యటించి నానా హడావుడి చేసే పాలకవర్గం, అధికార యంత్రాంగం తదుపరి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉమామహేశ్వరకాలనీలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. వర్షాలు కురిసినపుడల్లా వరదలతో సావాసం చేయడం వారికి పరిపాటిగా మారింది. దూలపల్లి గంగస్థాన్ వద్ద సుమాల్ చెరువు వరద నీరు పోటేత్తడంతో పాటు పలు కాలనీలలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈమేరకు చైర్మన్ శ్రీశైలంయాదవ్ కమీషనర్ శ్రీహరితో కలిసి గంగస్థాన్ వద్ద వరద నీటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎనిమిది మంది యువకుల అరెస్ట్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త: వివిధ కారణాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఎనిమిది మంది యువకులను ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి భోలక్‌పూర్, రంగానగర్ ప్రాంతాలలో కొందరు వ్యక్తులు గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి, న్యూసెన్స్ చేస్తున్నారని స్థానికుల నుండి ముషీరాబాద్ పోలీసులు ఫిర్యాదు అందుకున్నారు. ఆ ప్రాంతాలను పర్యవేక్షించిన అక్కడ గంజాయి సేవించి, న్యూసెన్స్ చేస్తున్న ఐదుగురు యువకులు ఏ.పవన్ (22), బి.శ్రవణ్ (20), ఎండి సమీర్‌ఖాన్(20), బి.కల్యాణ్ (20), షేక్ బషీరుద్దీన్ (32) లను అదుపులోకి తీసుకున్నారు. తాగిన మత్తులో ఉన్న వారు పోలీసుల మీద సైతం దురుసుగా ప్రవర్తించటంతో అరెస్ట్ చేశారు. అదేవిధంగా మొహానికి ముసుగు వేసుకుని కత్తి వంటి ఆయుధాలను పట్టుకుని, పబ్లిక్ ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఎండి అతీఖ్ (22) అనే వ్యక్తిని ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో కేసులో రోడ్డుపై వెళ్తున్న వ్యక్తితో అకారణంగా గొడవ పడి న్యూసెన్స్ క్రియేట్ చేసిన షేక్ మహమూద్ (20), షేక్ మున్వార్ (24) అనే యువకులను ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశా రు. అరెస్ట్ చేసిన వారిపై పెట్టీకేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి పది రోజులు జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు.


రెజిమెంటల్ బజార్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య

**PUBLIC NOTICE**

**DOCUMENTS MISSING**

Notice is hereby given that the Property 1). Sale Deed Document No. 3414 of 1997, being House bearing No. H.No 1-59/1, in Survey No 91 admeasuring 284.00 Sqyards or 237.42 Sq.Mts, Situated at old Bowenpally Village, Kukatpally Municipality, Balanagar Mandal, RangaReddy District, 2). GPA Document Date 06.12.1999 in Survey No 91 admeasuring 44.44 Sqyards or 37.15 Sq.Mts, Situated at old Bowenpally Village, Kukatpally Municipality, Balanagar Mandal, Ranga Reddy District, thereabout both Documents belongs to VancharlaRemesh Reddy Son of VancharlaVenkata Reddy, age about 51 years Residing at H.No. 8-6-14/7, Friends Colony Near Bhagyasri Functional Hall Old Bowenpally, Tirumalagiri, Hyderabad-500011. On 10.08.2018 at about 5.00 pm, my client was travelling from Bowenpally to Kukatpally by way of local bus transport, unfortunately the above said original document have let missing and the same are not traceable. If anybody is in possession of the original document relating to the said property they are requested to hand over the same to the below address.

**Sd/- N. Bojjaiah (Ganesh)**
**Advocate**
H.No. 11-3-253,
Sri Venkateshwara Colony,
Saroor Nagar, Hyderabad-500035
**Phone No.:9440484059**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client loss the original registered sale deed bearing Doc. No.1337/1963 and rectification deed bearing Doc. No.463/IV/2012 somewhere at Gagan Mahal, Domalguda, Hyderabad on 22-08-2023 in respect to the property bearing H.No.1-8-702/19/A/9A/1, Nallakunta, Near Sankarmutt, Hyderabad. My client already lodge the complaint with P.S. Chikkadpally, Hyderabad in this regard. If anyone find the said original documents then they may handover the same to the undersigned and whosoever handover the original documents will be suitably rewarded by the undersigned.

**RAKESH KUMAR HEDA,**
Advocate.
Office No.610-A,
6th floor,
Amruta Estates,
Himayatnagar,
Hyderabad. Mobile
**No.9392465247.**

## నాయి బ్రాహ్మణుల సేవ వెలకట్టలేనివి : బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం



సమావేశంలో మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** సమాజ ప్రగతిలో నాయిబ్రాహ్మణులు చేస్తున్న సేవలు వెలకట్టలేనిదని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పేర్కొన్నారు. కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్‌భవన్‌లో మంగళవారం నాయిబ్రాహ్మణ సేవా సంఘం దశాబ్ది ఉత్సవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షౌరవృత్తిదారులుగా సమున్నతంగా సేవలందించిన నాయిబ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఆధునిక వైద్యం, సాంకేతికత అందుబాటులో లేని రోజులలో అనేక మొండి వ్యాధులకు చికిత్సలు అందించి గర్భిణులకు పురుడుపోసిన చరిత్ర ఉందన్నారు. సౌందర్య నిపుణులు నాయీబ్రాహ్మణులే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలను వివిధ సంక్షేమ పథకాలు అమలు ద్వారా చేయూతను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. వృత్తిదారులను ఫించన్ల ద్వారా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాసమల్ల బాలకిషన్, ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, గడాల రాజు, ఆనందాస్ చంద్రశేఖర్, జయసింహ, వెంకటేష్, శ్రీనివాస్, విక్రమ్, త్యాగరాజు, నర్సింగ్, వినోద్‌కుమార్, అశోక్, అంజలి, అంజయ్య, వెంకటేష్, రవికుమార్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యం



ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సన్మానిస్తున్న మైత్రి కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** శాంతి భద్రతలను కాపాడటమే పోలీసుల కర్తవ్యమని మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు మలక్‌పేట మైత్రి కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మైత్రి కమిటీ సభ్యులు పోలీసులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు తమ వంతు తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బసవరాజుగౌడ్, సీనప్ప, నాగిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, వరుణ్‌కుమార్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అభినందనలు



హెడ్ కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్

**కుషాయిగూడ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కేపీ రంగన్న, శ్రీనివాస్, బి.శ్రీనివాస్, సి.వెంకటేష్‌లకు ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశ ఉత్తర్వులు జారీ చేయడంతో కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ ఉపేందర్‌యాదవ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు భద్రయ్య, వెంకన్న, షఫీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చెరువును పరిశీలిస్తున్న కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ తదితరులు

**తుర్కయాంజాల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మున్సిపాలిటీ కార్యాలయంలో లేదా కంట్రోల్ రూమ్ 9550438213, 9966995842 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కాలనీలలో పర్యటించి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నాలాలో పేరుకపోయినా చెత్త చెదారాన్ని కమిషనర్ వెంటనే క్లీన్ చేయించారు. మున్సిపాలిటీలో సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్, ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సం



ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉప్పల్ హనుమసాయికాలనీలో భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లమ్మ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో ఎల్లమ్మ కల్యాణోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి, హనుమంతరెడ్డి, కాలనీ అధ్యక్షుడు కంచెమీది శివయ్య, బొడిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు సిఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు గోవిందమ్మకు రూ.60వేలు, హాజిరబానుకు రూ.60వేలు, బాలమణికి రూ.60వేలు, హేమలతకు రూ.25వేలు, సాయికృష్ణకు రూ.20వేలు చెక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గరిక సుధాకర్, డా.బి.వి.చారి, పెంటారెడ్డి,చంద్రమౌళి, శివ, కె.శ్రీధర్, జెసిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మర్చిపోయిన బ్యాగును తిరిగి బాధితుడికి అప్పగించిన పోలీసులు



బాధితుడికి నగదు, సెల్‌ఫోన్ అందజేస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రవి

**సైదాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఆటోలో మర్చిపోయిన నగదు బ్యాగును సైదాబాద్ పోలీసులు తిరిగి అరగంటలోనే బాధితుడికి అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గణేష్ సైదాబాద్ ఎస్‌బిహెచ్ కాలనీలోని తన సోదరి ఇంటికి వచ్చే క్రమంలో దిల్‌సుఖ్‌నగర్‌లో బస్సు దిగి అనంతరం ఆటోలో సోదరి ఇంటికి వచ్చాడు. అయితే ఆటో దిగే సమయంలో రూ.45వేలు, సెల్‌ఫోన్, వాచ్ ఉన్న బ్యాగును ఆటోలోనే మర్చిపోయాడు. కాసేపటి తర్వాత బ్యాగును మర్చిపోయిన విషయం గుర్తించిన గణేష్ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆటోను కనిపెట్టి బ్యాగును గణేష్‌కు అప్పగించారు.

## వందల కోట్ల రూపాయల అభివృద్ధి : ఎమ్మెల్యే

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ విద్యుత్ నగర్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో పలు కాలనీ సంక్షేమ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తపేట ఫ్రూట్‌మార్కెట్ స్థలంలో టీమ్స్ హాస్పిటల్ ఒక పెద్ద వరమన్నారు. ప్రభాత్‌నగర్ కాలనీలో పండ్లవ్యాపారం చేసే వారి వల్ల చుట్టుపక్కల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారిని తరలించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్యలనుంచి విముక్తి లభించిందన్నారు. విద్యుత్ లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్ల మరమ్మత్తులు, సీసీ కెమెరాలు, త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వందల కోట్ల రూపాయలు నిధులతో నియోజకవర్గ అభివృద్ధి చేసామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు తోట మహేష్‌యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ బి.విజయరంగ, నర్సి రెడ్డి, శరత్‌చంద్ర, లక్ష్మీనారాయణ, జ్యోతి, శేషాకుమారి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి: వినోద్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయవిభాగం మాజీడిన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపక వృత్తి చాలా పవిత్రమైనదని తమ బోధనతో సమాజంలో అనేక మార్పులు తీసుకురావచ్చు అని తెలిపారు. కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల ఉన్నత స్థాయికి తమ ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్‌వి.శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ పి.సత్యం, అధ్యాపకులు డాక్టర్ శ్రీలక్ష్మీ, స్వాతి, శైలజ, అనిత, ప్రభాకర్‌రావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో మున్సిపల్ కార్మికుడు మృతి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందిన మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికుడు ముక్కెర్ల కాశీనాథ్‌యాదవ్‌కు బాలాపూర్ మండల సిపిఐకార్యదర్శి అయోధ్య వెంకట రమణారెడ్డి, మండల ఎఐటియుసి నాయకుడు నరేందర్, పలువురు కార్మికులు నివాళులర్పించారు. కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసే పైపులకు సంబంధించి జాయింటర్‌గా పనులు చేసే కాశీనాథ్ కిడ్నీలు పని చేయకపోవడంతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఆయన నివాసానికి భౌతికకాయం రావడంతో తరలివచ్చిన వామపక్ష నేతలు, కార్మిక సంఘాల నాయకులు, తోటి కార్మికులు ఎర్ర జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రామంతాపూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని సత్యసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సత్యసాయి విద్యా సంస్థల చైర్మన్ గడ్డం సాయికిరణ్ హాజరై సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూత అందించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** భారీగా కురుస్తున్న వర్షాలకు చైతన్యపురిడివిజన్ పరిధిలోని ఫణిగిరికాలనీ సాయిబాబాగుడి ముఖద్వారం ముందు రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోయింది. కాలనీవాసి టిఆర్ఎస్ మూర్తి సమాచారం మేరకు డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ తక్షణమే జిహెచ్ఎంసి అధికారులకు విషయాన్ని తెలియజేసి అక్కడికి వెళ్లి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగింపచేశారు. వర్షాలవల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని మహేష్‌యాదవ్ తెలిపారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**మలక్‌పేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మలక్‌పేటలోని మూసీ పరివాహక ప్రాంతంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీగా వర్షాలు కురుస్తుండడంతో మూసీ నది వరదనీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద సౌత్‌ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి పరిస్థితులను సమీక్షించారు. అదేవిధంగా మలక్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తీగల అజిత్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, గౌర శశిధర్ మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటించి వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం : మంత్రి సబితాఇంద్రారెడ్డి



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకుంటున్న మంచిరెడ్డి అనంతరెడ్డి, సిద్దాల శ్రీలత, లక్కరాజు ప్రశాంత్

**సరూర్‌నగర్, వనస్థలిపురం, సైదాబాద్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్‌కు చెందిన గణిత శాస్త్రం ఉపాధ్యాయురాలు సిద్దాల శ్రీలతకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయగా అందులో లార్డ్స్ గ్రూపు విద్యా సంస్థలకు డైరెక్టర్‌గా పని చేయడమే కాకుండా విద్యార్థులకు గణితశాస్త్రం బోధించే శ్రీలత బెస్ట్ టీచర్‌గా ఎంపికైంది. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆమె రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు పాఠశాల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, ఉపాధ్యాయులు శ్రీలతను అభినందించారు.

**ఉత్తమ ఉపాధ్యాయునిగా లక్కరాజు ప్రశాంత్...** రంగారెడ్డి జిల్లా ఎల్‌బినగర్ నియోజకవర్గంనుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపికయ్యారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ విజయపురికాలనీలో గల శివసింధు ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ లక్కరాజు ప్రశాంత్‌తోపాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీన్‌దయాళ్, వనస్థలిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కల్పనలు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి సబితారెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

**అనంతరెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు...** సరూర్‌నగర్ మండలం చంపాపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచిరెడ్డి అనంతరెడ్డి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాగా అనంతరెడ్డి 2017లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు.

## మహేశ్వరం బిజెపి టిక్కెట్‌కు శంకర్‌రెడ్డి దరఖాస్తు



పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేస్తున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి తరపున పోటీ చేయడానికి టిక్కెట్‌ను ఆశిస్తున్న బాలాపూర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి పార్టీ అధిష్టానవర్గానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళి ఎన్నికల కమిటీకి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా తన సీనియారిటీని, గత ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనను అభ్యర్థిగా ఎంపిక చేయాలని ఆయన కోరారు.

## సఫిల్‌గూడ రైల్వే గేటు సమస్యను పరిష్కరించాలని వినతి : కార్పొరేటర్ శ్రవణ్



రైల్వే డివిజన్ మేనేజర్ లోకేష్‌తో సమస్యపై చర్చిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** సఫిల్‌గూడ రైల్వేగేటు సమస్యను పరిష్కరించే దిశగా మల్కాజిగిరి పరిధిలోని వివిధ సంఘాల కమిటీ సభ్యులు సహకారం అందించాలని కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కాలనీ సంఘాల సభ్యులతో సఫిల్‌గూడ గేటు సమస్యపై దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మేనేజర్ లోకేష్‌ను కలిసి చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఇచ్చిన లెటర్‌ను, సౌత్ సెంట్రల్ రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి అందించడం జరిగిందన్నారు. సఫిల్‌గూడ రైల్వే గేటు మూయడం వల్ల బలరాంనగర్, వెస్ట్ క్రిష్ణానగర్, సీతారాంనగర్, దేవీనగర్, సైనిక్‌నగర్, ఆర్.కె.పురం, ఆదర్శ్‌నగర్, న్యూ విద్యానగర్ ప్రాంతాలనుండి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని,సఫిల్‌గూడ రైల్వేగేటు తెరిస్తే కొంత దూరం తగ్గుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ ఆర్.డబ్ల్యు.ఎ ప్రతినిధుల నుండి పూర్తి వివరణ తెలుసుకొని సమస్యను పరిష్కరించే దిశగా పలు వివరణాత్మక అవగాహన తెచ్చుకున్నారు. జీహెచ్ఎంసీనుండి ఆర్‌యూబి ఆన్‌లైన్ ఆమోదం పొందిన తర్వాత ఈ పనిని అమలు చేయవచ్చని సంబంధిత అధికారులతో కలసి అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజు, శశికాంత్, రామక్రిష్ణ, బి.టి శ్రీనివాస్, పలు సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన కాలనీలను పర్యటించిన కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



ముంపు ప్రాంతాల సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలో పీవీఎన్ కాలని సెయింట్ ఆన్స్ స్కూల్ నాలా, సత్తిరెడ్డినగర్, సత్యరాఘవేంద్ర కాలనీలలో వర్షానికి జలమయమైన, ముంపుకు గురైన కాలనీలలో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ఎటువంటి సమస్యలున్నా వెంటనే తనకు తెలియజేయాలని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా నాలాల్లో పేరుకుపోయిన చెత్తతోపాటు మ్యాన్‌హోళ్లను సరి చూసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, చుంకు శ్రీనివాస్, కాలని వాసులు నాగేష్, హరీష్, రవి, మైకేల్, మోహన్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి : ఎమ్మెల్యే



కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హయత్‌నగర్,సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ, డబుల్‌బెడ్‌రూంలు, జీవోనెంబరు 118 సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్‌ను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే నేతృత్వంలో కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, హయత్‌నగర్, సరూర్‌నగర్ తహశీల్దార్లతో కలిసి హయత్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల ప్రధాన సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. మన్సూరాబాద్ డివిజన్‌లోని సర్వే నెంబరు 93/1లో రికార్డుల పరంగా 2.20 ఎకరాల స్థలం ఉండాల్సి ఉండగా... 20 గుంటలు మాత్రమే ఉందని అధికారులు తేల్చారన్నారు. లింగోజిగూడ డివిజన్ గ్రీన్‌పార్కుకాలనీలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో సర్వే పూర్తయినా నివేదిన ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారని తెలిపారు. జీవోనెంబరు 118లో ఖాళీ స్థలాలున్నవారు డబ్బులు కట్టినా వారిని ఎంక్వయిరీ చేయలేదన్నారు. హయత్‌నగర్‌డివిజన్ సర్వేనెంబరు255లో రైతుల భూములలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో డెవెలప్ చేస్తామని చెప్పి ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. రైతులభూములను వారే సేద్యం చేసుకునేలా ఆదేశాలివ్వాలని కోరారు. ధాతునగర్‌కాలనీలో యూఎల్‌సీ విషయంలో తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. నందనవనం కాలనీలో కబ్జాలకు గురైన ఇళ్లను అసలైన లబ్ధిదారులకు చెందేలా చూడాలని, వాటిని లాటరీ పద్దతిలో ఇతరులకు కేటాయించవద్దని సూచించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ... సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యేకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహేశ్వరంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించండి : అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసే అవకాశం తనకు కల్పించాలని బాలాపూర్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికలకమిటీ సభ్యుడు, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యునిగా నియమితులైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనకు ముందు 2004వ సంవత్సరంలో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి తాను కాంగ్రెస్ బి ఫారంపై పోటీ చేశానని గుర్తు చేశారు. పార్టీలో తాను సీనియర్‌నని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉన్న దృష్ట్యా తనకు మహేశ్వరం నియోజకవర్గ టిక్కెట్‌కు సహకరించాలని అమరేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదవరెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆర్కేపురం డివిజన్‌కు చెందిన వంగూరి యాదవరెడ్డి నియామకమయ్యారు. అధ్యక్షుడు డాక్టర్ డానియల్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల సంరక్షణ కోసం తాను కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సగ్గు వేణుమాధవ్, మహిళా అధ్యక్షురాలు సరస్వతి, ప్రధానకార్యదర్శి వెంకన్నబాబు, ఉపేందర్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ సంక్షేమ సంఘం నాయకుల వినతి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలంటూ మన్సురాబాద్ డివిజన్ కొలను శివారెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో వాటర్ లైన్ కనెక్షన్, డ్రైనేజ్, సిసి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొలను నరేందర్‌రెడ్డి, జనరల్‌సెక్రటరీ వీఆర్.నందగోపాల్‌రెడ్డి, ట్రెజరర్ చంద్రయ్య, జన్నేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యుడు ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం : విజయ్‌రారి



మహాధర్న కార్యక్రమానికి తరలి వెళ్తున్న విజయ్‌రారి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మలక్‌పేట నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి విజయ్‌రారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి టిటిడిపి ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి మలక్‌పేట నుంచి విజయ్‌రారి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ధరణి సమస్యలు, పోడు భూములు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ విషయంలో ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నపూర్ణ, శాంతి, రవీంద్రచారి, జోగేందర్‌సింగ్, దీపక్ జైస్వాల్, ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గురైన కాలనీల్లో సహాయక చర్యలు

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమవడంతో డివిజన్ పరిధిలో నాలాలు పొంగుతున్న కారణంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సూచనల మేరకు డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్ నాయకులతో కలసి నేరెడ్‌మెట్, వినాయక్ నగర్, మౌలాలి తదితరప్రాంతాల్లో నాలాలు పూర్తిగా నిండి రోడ్డుపై ప్రవహిస్తుండడంతో సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సిబ్బందితో డ్రైనేజీ లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బాలక్రిష్ణ, సాయిసాగర్, ఉమేష్, సాయి, బాపు, కాలనీ అధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.